
ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో కళశాల ఊరేగింపు


పామూరులో కుంకుమ పూజలో ఆర్యవైశ్య మహిళలు

వైభవంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి


కందుకూరులో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


విశిష్ట పూజల్లో పాల్గొన్న భక్తులు

పామూరు: వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి జయంతి వేడుకలు స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్థానిక రమాసమేత వీరవెంకట సత్యనారాయణస్వామి దేవస్థానం నుంచి కన్యకాపరమేశ్వరీదేవి ఆలయం వరకు ఆర్యవైశ్య మహిళలు, భక్తులు 108 కలశాలతో గ్రామోత్సవం నిర్వహించారు. తొలుత వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి మూలవిగ్రహమూర్తికి, ఉత్సవమూర్తికి అర్చకులు రాయప్రోలు తులసీనాథ్, రాఘవ సుమంత్‌లు క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, చందనాభిషేకం, కుంకుమపూజ చేశారు. ఆర్యవైశ్య మహిళలు లలితా పరాయణం, గీతాపారాయణం, సామూహిక కుంకుమపూజ నిర్వహించారు. సాయంత్రం వాసవీమాత ఉత్సవమూర్తికి పూలంగిసేవ నిర్వహించి అంతరాలంలో రథోత్సవం కనుల పండువగా సాగింది. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు విశ్వనాధుని మణికంఠ సత్యనారాయణ, గోష్టు రామారావు, దరిశి సత్యనారాయణ, శేగు క్రిష్ణయ్య, దరిశిమస్తాన్‌రావు, ముప్పసాని రాఘవ, కొత్తూరి హరగోపాల్, మంచికంటి రమేష్‌బాబు, ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

కందుకూరు: వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పెద్దబజార్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున కళశాల ఊరేగింపు చేపట్టారు. వేడుక పట్టణ పురవీధుల్లో కన్నుల పండుగగా సాగింది. అనంతరం అమ్మవారి ప్రత్యేక అభిషేకంలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వాసవీ క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవీ గ్రంథాలయం నుంచి అమ్మవారి ఆలయం వరకు భక్తులకు పెద్ద ఎత్తున ప్రసాదాలు పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీదెళ్ల క్రిష్ణ, వాసవీసత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, వాసవీ వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరర్ పేరూరి లలిత, ఆర్‌సీ గుర్రం మంజులకుమారి, జెడ్‌సి కోట వెంకటేశ్వర్లు, చక్కా వెంకట సుజాత తదితరులు పాల్గొన్నారు.


గుడ్లూరులో వాసవీ అమ్మవారికి కుంకుమపూజ చేస్తున్న భక్తులు

గుడ్లూరు: వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచంచారు. ఈ సందర్భంగా మెయిన్‌బజారులో ఉన్న ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అమ్మవారి విగ్రహాన్ని పట్టువస్త్రాలతో అలంకరించారు.

విజయం మనదే


వెలిగండ్లలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణయాదవ్

వెలిగండ్ల: ఎన్నికల్లో విజయం మనదేనని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ అన్నారు. వెలిగండ్లలో శనివారం కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ మండలంలో నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. బూత్‌ల వారీగా సమీక్ష నిర్వహించారు. వెలిగండ్ల మండలంలో అత్యధిక మెజార్టీ వస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, కటికల వెంకటరత్నం, కె. వెంకట్రామయ్య, రామన భాస్కర్‌రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పామూరు: విద్యుత్ సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ దృష్ట్యా పామూరుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జిలానీ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడు 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తామన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని పెదయిర్లపాడు, చింతగుంపల్లి , వెలుతుర్లవారిపల్లి, వితలాపురం, పిల్లివారిపల్లి, అడవిలోపల్లి, లక్ష్మక్కపల్లి, గుంటూరు లింగన్నపాలెం, వెంగళాయపల్లి, దివాకరపురం, వేపగుంపల్లి గ్రామాల్లో విద్యుత్ నిలిచిపోతుందని, ప్రజలు గమనించాలని కోరారు.

నూతన వధూవరులకు దద్దాల ఆశీర్వచనం


నల్లమడుగులలో నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని నల్లమడుగుల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు సూరిపోగు ఆంథోని ఇంట శనివారం జరిగిన వివాహంలో వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు మేరీస్టెల్లా, మనోజ్‌కుమార్‌లను డాక్టర్ దద్దాల, నాయకులు ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. గుంటక తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మేకల బాలుయాదవ్, బొట్లా చిరంజీవి, వై ప్రవీణ్‌కుమార్, పులి మాల్యాద్రిరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నజీర్‌కు దద్దాల పరామర్శ

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని నల్లమడుగుల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు నజీర్ ఈనెల 13వ తేదీన ఎన్నికల రోజు బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సందర్భంగా శనివారం వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ క్షతగాత్రుడు నజీర్ నివాసానికివెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు. ఆయన వెంట గుంటక తిరుపతిరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, ముడుమాల నారాయణరెడ్డి, సూరిపోగు ఆంథోని, బొట్లా చిరంజీవి, వై. ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

53 మద్యం బాటిళ్లు స్వాధీనం

సీఎస్‌పురం(పామూరు): అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ తెలిపిన వివరాలు... వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా తెలంగాణకు చెందిన 53 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం


వేణుగోపాలుని ధ్వజారోహణం

ఉలవపాడు: ఉలవపాడు రుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అర్ధరాత్రి ప్రారంభమయ్యాయి. శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో అంకుర్పాణతో ఉత్సవాలు ప్రారంభించారు. శనివారం ఉదయం వేణుగోపాలునికి చప్పరసేవ, ధ్వజారోహణం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని పురువీధుల్లో ఊరేగించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రసాద్ ఏర్పాట్లు చేశారు.

అన్నప్రసాద వితరణ భవనానికి విరాళం

కందుకూరు: కనిగిరి రోడ్డులోని అయ్యప్పస్వామి దేవస్థాన ఆవరణలో నిర్మిస్తున్న మాలధారణ స్వాముల అన్నదాన భవనానికి పట్టణానికి చెందిన గోరంట్ల పున్నయ్య, పద్మావతి దంపతులు భవన నిర్మాణానికి రూ. 50వేలు విరాళం అందజేశారు. ఇస్కాల వెంకట నరశింహం, నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

హనుమంతునిపాడు: మండల పరిధిలోని మొరవారిపల్లిలో శనివారం రాత్రి సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా సాగింది. సీతారామలకు అర్చకులు వేదమంత్రాల నడుమ వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి స్వామికి పండితుల వేదమంత్రాల నడుమ తలంబ్రాలు పోశారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా బ్రహ్మంగారి ఆరాధనోత్సవం


పూజల్లో పాల్గొన్న దద్దాల నారాయణ, నాయకులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని నల్లమడుగులలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధనా మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల మూలవిగ్రహమూర్తులకు, ఉత్సవ మూర్తులకు అభిషేకం, కుంకుమపూజతో పలు విశిష్ట పూజలు చేశారు. అనంతరం అర్చకుల వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల ఉత్సవ మూర్తులకు కల్యాణోత్సవం జరిపించారు. పూజల్లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా సాయంత్రం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం వైభవంగా సాగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ టీయూటీ జిల్లా అధ్యక్షుడు మేకల బాలుయాదవ్, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పులిమాల్యాద్రిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, మన్నేపల్లి రవి, పందిటి ఆంథోని, జోసఫ్, కొండా ప్రతాప్, నాయకులు పాల్గొన్నారు.

జలందర్‌కు ఘన నివాళి


జలందర్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న దద్దాల

పీసీపల్లి: మండలంలోని ముద్దపాడు పంచాయతీ వాకంవారిపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకుడు జలందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ.మృతుని స్వగృహానికి వెళ్లి కుటుంబసభ్యులు తన ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు పార్టీ ఎప్పుడు తోడుంటుందని తెలిపారు. జలందర్ మృతి పార్టీకి తీరనిలోటన్నారు. దద్దాల వెంట సేవాదళ్ అధ్యక్షుడు మూలె రాజశేఖర్ ఉన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

- సివిల్ ర్యాంకర్ రాహుల్


సివిల్ ర్యాంకర్ రాహుల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కనిగిరి రూరల్: ప్రతి ఒక్కరు ఆత్మ విశ్వాసంతో, లక్ష్య సాధన దిశగా ముందడుగు వేసినప్పుడే ఉత్తమ ఫలితాలు, ఉన్నత స్థానం దక్కుతాయని సివిల్ ర్యాంకర్ రాహుల్ అన్నారు. స్థానిక ఐడీఎల్ కంప్యూటర్ శిక్షా కేంద్రంలో మీట్ ద స్టూడెంట్ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోజు 18 గంటలు నిర్విరామంగా, పట్టుదలతో, ఏకాగ్రతతో చదవాలని చెప్పారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి ఎదగానని వెల్లడించారు. ప్రతి ఒక్కరు సమాజానికి మేలు చేయాలనే ఉన్నత సంకల్పం కల్గి ఉండాలని తెలిపారు. ఐఏఎస్ గోల్ సాధించేందుకు చిన్నప్పటి నుంచి తాత ఎంతో ప్రోత్సాహంగా గైడ్ ఇచ్చే వారని తెలిపారు. కార్యక్రమంలో జేవీవీ జాతీయ కార్యదర్శి ఎస్‌కే గయాజ్ బాష, ఎస్‌వీఎల్, కేటీసీ పాపారాయుడు, ఫణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌ను ఐడీఎల్ కంప్యూటర్ నిర్వాహకులు, విద్యార్థులు అభినందించారు.

స్ట్రాంగ్ రూంకు చేరిన సర్వీస్ ఓట్లు


స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ చేస్తున్న దృశ్యం

కందుకూరు: నియోజకవర్గంలో ఉన్న ఆర్మీ జవాన్‌లు ఉపయోగించుకున్న సర్వీస్ ఓట్లను సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సర్వీస్ ఓట్లను నిబంధనల ప్రకారం భద్రపరిచారు. అనంతరం స్ట్రాంగ్ రూంకు సీల్ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 66 వరకు సర్వీస్ ఓట్లు ఉన్నాయి. వీటిలో కొందరు ఆర్మీ ఉద్యోగులు ఇప్పటికే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సర్వీస్ ఓటు హక్కును జూన్ 4వ తేదీ వరకు ఉపయోగించుకునే అవకాశం ఉందని, అప్పటి వరకు వచ్చిన ఓట్లను స్వీకరిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీ ఎలక్షన్ ఏజెంట్‌లు ముప్పవరపు కిశోర్, సీహెచ్ హరిక్రిష్ణ, డీటీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

బావిలో పడి జింక మృతి


బావిలో పడిన జింక

ఉలవపాడు: దారి తప్పి పరుగులు తీస్తూ వచ్చి ఒక జింక పాడు బడిన బావిలో పడిపోయింది. ఈ సంఘటన ఉలవపాడులోని వడ్డెరపాలెం లోని కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న బావి వద్ద జరిగింది. వివరాల్లోకి వెళితే..ఉదయం 7 గంటల సమయంలో పరుగెత్తుతూ జనసంచారం చూసి భయపడి గోడ దూకబోయి బావిలో పడిపోయింది. బావిలో నీరు కేవలం అర అడుగు మాత్రమే ఉండడంతో అక్కడే ఉండిపోయింది. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. ఒంగోలు నుంచి అటవీ సిబ్బంది వచ్చి తాళ్లతో కట్టి బావి నుంచి బయటకు తీశారు. జింకకు గాయాలు ఉండటంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మృతి చెందింది.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు


ఇసుకరీచ్‌లను పరిశీలిస్తున్న అధికారులు

జరుగుమల్లి(సింగరాయకొండ): ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలు సీజ్ చేస్తామని అధికారుల బృందం హెచ్చరించింది. జరుగుమల్లి మండలంలోని పాలేరు నదీపరివాహక ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌లను శనివారం రెవెన్యూ, సెబ్, మైనింగ్ అధికారుల బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కేవీఎస్ చక్రవర్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇసుక అక్రమరవాణా చేసే వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహనదారులను అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సెబ్ సీఐ నరహరి, ఎస్సై సీహెచ్ దయాకర్, ఆర్‌ఐ ఎం రమణయ్య, వీఆర్‌ఓలు లక్ష్మి, మధు, బి.శ్రీనివాసులు, ఎం వాసవి, మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం


టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెం మఠం విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం శనివారం కనులపండువగా సాగింది. స్వామి కల్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ ఆరాధన అనంతరం రథోత్సవం గ్రామ వీధుల్లో నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో పట్టాభిరామస్వామి కల్యాణోత్సవం


కల్యాణోత్సవంలో తాళిచూపుతున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని రామాపురంలో పట్టాభి రామస్వామి తిరునాళ్ల శనివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీతా, రాముల దేవతామూర్తుల శాంతి కల్యాణోత్సవం రుత్వికులు రావినూతల రమేష్ వేదమంత్రాల నడుమ నిర్వహించారు. ముందుగా ఆలయంలో సీతారామ లక్ష్మణ హనుమంత మూల విగ్రహమూర్తులకు అభిషేకం, విశిష్ట పూజలు చేశారు. అనంతరం సీతారాముల ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించి కల్యాణ మండపంపై వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా భజంత్రీల మేళతాళాల నడుమ కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం వసంతోత్సవం , రాత్రికి గ్రామోత్సవం వైభవంగా సాగింది.

ఘనంగా కలశ మహోత్సవం


మొగిలిచర్లలో ప్రత్యేక అలంకరణలో దత్తాత్రేయస్వామి

లింగసముద్రం: దత్తాత్రేయస్వామి మాలాధారుల ఇరుముడి సందర్భంగా మండలంలోని మొగిలిచర్లలో కలశ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయస్వామి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం వెయ్యి మందికి పైగా దత్తాదీక్ష మాలాధారులు రామాలయం వద్ద కలశాలతో హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 5 గంటల సమయంలో దత్తాత్రేయ స్వామిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్‌పై ఊరేగించారు. రాత్రికి దత్తాత్రేయస్వామి మందిరానికి చేరుకుని కలశాలతో అభిషేకం చేశారు. ఆరాధనకు కందుకూరు, కావలి నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి మందిరానికి నడుపుతారని వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు.

నేటి నుంచి లక్ష్మీ నరసింహస్వామి జయంతి వేడుకలు

కొండపి(సింగరాయకొండ): మండలంలోని గోగినేనివారిపాలెంలో లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. వేడుకలకు జిల్లా నుంచి ఇతర జిల్లాల నుంచి భక్తులు హాజరు కానున్నారు. మొదటి రోజు అంకురార్పణ, రెండో రోజు స్వామి హనుమంతుని వాహనంపై, మూడో రోజు గరుడ వాహనంపై, నాల్గవ రోజు ఏనుగు వాహనంపై ఊరేగనున్నారు. 23వ తేదీ స్వామి కల్యాణం నిర్వహించనున్నారు.

పొగాకు అత్యధిక ధర రూ.307

కొండపి(సింగరాయకొండ): స్థానిక స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో అత్యధిక ధర రూ.307 పలికిందని నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. చౌటపాలెం, దానాయుడుపాలెం, పోలిరెడ్డిపాలెం, రామాయపాలెం, దాసిరెడ్డిపాలెం, కొండపి గ్రామాలకు చెందిన రైతులు 961 బేళ్లను తీసుకురాగా 909 బేళ్లను కొనుగోలు చేయగా వివిధ కారణాలతో 52 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.307, కనిష్ట ధర రూ.205, సరాసరి రూ.256.10 పలికింది. వేలంలో 22 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం జరిగిన వేలంలో అత్యధిక ధర రూ. 305 పలికింది. కె. ఉప్పలపాడు క్లస్టర్ గ్రామాలకు చెందిన రైతులు 654 బేళ్లను వేలానికి తీసుకురాగా 625 బేళ్లను కొనుగోలు చేసి 29 బేళ్లను తిరస్కరించారు. కనిష్ట ధర రూ.205, సరాసరి రూ.261.80 పలికింది.